## ఎన్నికల నిమిత్తము గౌరవనీయులైన సభాపతి రూపొందించిన

## నిబంధనావళి

సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటు ద్వారా ప్రాతినిధ్య సూత్రము ప్రకారము ఎన్నికలను నిర్వహించు నిమిత్తము గౌరవనీయులైన సభాపతి యీ క్రింది నిబంధనలను రూపొందించినారు.

**1. ఈ నిబంధనలలో**

(1) "ఎన్నికల ఫలితము నిర్ధారణకాని అభ్యర్థి" అనగా యేదేని నిర్ణీత సమయమునకు ఎన్నుకొనబడని మరియు ఎన్నికనుండి తొలగింపబడని అభ్యర్థి అని అర్థము:

(2) "విధాన సభ", "సభ్యుడు" మరియు "కార్యదర్శి" అనునవి ఆంధ్రప్రదేశ్ విధాన సభా నియమావళిలో వరుసగా వాటికి ప్రత్యేకింపబడిన అర్థములను కలిగి యుండును.

(3) "ఎగ్జానస్ట అయిన పత్రము అనగా ఎన్నికఫలితము నిర్ధారణ కాని అభ్యర్థికి యికపై యెట్టి ప్రిఫరెన్సు కూడా నమోదు చేయబడని బ్యాలటు పత్రము అని అర్థము. అయితే, క్రింది ఏ సందర్భములోనైన ఒక పత్రము ఎగ్జాస్టు అయిన పత్రముగా భావింపబడవలెను.

(ఎ) ఇద్దరు లేక అంతకుమించిన అభ్యర్థుల పేర్లు, ఎన్నిక ఫలితము నిర్ధారణ కాని అభ్యర్థులైనను, కాకున్నను, ఒకే అంకెతో గుర్తింపబడి మరియు



అని ప్రిఫరెన్సు క్రమములో తరువాతవిగానున్న యెడల, లేక

(బి) ఒక అభ్యర్థి ఎన్నిక ఫలితము నిర్ధారణకాని అభ్యర్థియైనను, కాకున్నను, ప్రిఫరెన్సు క్రమములో ఆ అభ్యర్థి పేరు తరువాతదిగా..

(అ) బ్యాలెటు పత్రముపై ఒకానొక అంకెతరువాత వరుస క్రమంలోగాని, అంకెతోగాని, లేక

(ఆ) రెండు లేక అంతకు మించిన అంకెలతోగాని గుర్తింపబడిన.

(4) "మొదటి ప్రిఫరెన్సు" అనగా అంకె 1 అనియు, "రెండవ ప్రిఫరెన్సు" అనగా, అంకె 2 అనియు, "మూడవ ప్రిఫరెన్సు" అనగా అంకె 3 అనియు, అదే విధముగా యే అభ్యర్థి పేరుకైనను ఎదురుగా వేయబడిన అంకె అని అర్థము.

(5) ఎవరేని అభ్యర్థికి సంబంధించి "తొలిఓటు" అనగా, అట్టి అభ్యర్థికి మొదటి ప్రిఫరెన్సు నమోదు చేయబడిన బ్యాలటు పత్రమునుండి పొందిన ఓటు అని అర్థము.

(6) "నియమావళి" అనగా, ఆంధ్రప్రదేశ్ విధాన సభా నియమావళి అని అర్థము.

(7) "మిగులు" అనగా, ఒక అభ్యర్థి యొక్క తొలి ఓట్లు లేక తొలి ఓట్లు మరియు బదలాయింప బడిన ఓట్లు యొక్క విలువ, 12వ నిబంధనలో నిర్వచింపబడిన కోటాకు ఎంత మించునో, అట్టి సంఖ్య అని అర్థము.



(8)ఎవరేని అభ్యర్థికి సంబంధించి "బదలాయింప బడిన ఓటు" అనగా, ఏ ఓటు ద్వారా అట్టి అభ్యర్థికి ఆ ఓటు విలువ లేక ఆ ఓటు విలువలో కొంత భాగము జమ చేయబడినదో అట్టి ఓటు అనియు, మరియు అట్టి అభ్యర్థికి ఆ విలువ ఏ బ్యాలటు పత్రములో రెండవ లేక తరువాత ప్రిఫరెన్సు నమోదు చేయుట ద్వారా లభించినచో అట్టి ఓటు అని అర్థము.

(9) "ఎగ్జాస్టు కాని పత్రము" అనగా, ఎన్నికల ఫలితము నిర్ధారణ కాని ఒక అభ్యర్థికి తరువాతి ప్రిఫరెన్సు నమోదు చేయబడిన బ్యాలటు పత్రము అని అర్థము.

**అభ్యర్థులు నామనిర్దేశములు :**

(2) (1) సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటు ద్వారా దామాషా ప్రాతినిధ్యపు సూత్రప్రకారము ఎన్నికకై ఒక ప్రతిపాదన ఆమోదింపబడినపుడు.

(ఎ) నామనిర్దేశములు చేయుటకు ఆఖరు తేదిని.

(బి) నామనిర్దేశములను పరిశీలించు తేదీని.

(సి) అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనుటకు ఆఖరు తేదీని (డి) అవసరమైన యెడల ఎన్నిక జరుపబడు తేదీని సభాపతి నిర్ణయింపవలెను.

(2) (1) వ ఖండము క్రింద సమర్పింపబడిన ప్రతి యొక్క నామనిర్దేశ పత్రము 1వ ఫారములో నుండవలెను. దానిపై ప్రతిపాదకుడు, బలపరచు



వ్యక్తి మరియు నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి సంతకము చేయవలెను.

(3) ఏ సభ్యుడైనను ప్రతిపాదకునిగా గాని లేక బలపరచు వ్యక్తిగాగాని, భర్తీ చేయబడవలసిన ఖాళీలు ఎన్ని యుండునో, అన్ని నామనిర్దేశపు పత్రములపై సంతకము చేయవచ్చును, కాని అంతకుమించి చేయరాదు.

(4) ఏ అభ్యర్థి అయినను లిఖితపూర్వకముగ తాను సంతకం చేసిన నోటీసును కార్యదర్శికందచేసి తన అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొన వచ్చును.

(5) సక్రమముగా నామనిర్దేశము చేయబడి, వారి అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనని అభ్యర్థుల సంఖ్య, భర్తీ చేయబడవలసిన ఖాళీల సంఖ్యకంటే తక్కువయున్న యెడల సభాపతి నామనిర్దేశములు చేయుటకు, నామ నిర్దేశముల పరిశీలనకు, అభ్యర్థిత్వమును ఉ పసంహరించుకొనుటకు మరియు అవసరమైన యెడల ఎన్నిక జరుపుటకు, తరువాతి తేదీలను నిర్ణయింపవలెను మరియు అభ్యర్థుల సంఖ్య భర్తీ చేయబడవలసిన ఖాళీల సంఖ్యకంటే తక్కువగా నుండనంత వరకు యింకను అదనపు తేదీలను ఆయన నిర్ణయింపవచ్చును.

(6) సక్రమముగా నామనిర్దేశము చేయబడి వారి

**18 (1)వ నిబంధన :** 'ఎ', 'సి' మరియు 'ఐ' ప్రస్తుతము కోటాను మించినందున వారు ఎన్నికైనట్లు ప్రకటింపబడినది. ఇంకను ఒక ఖాళీ భర్తీ చేయ బడవలసి యున్నది.

**15(1) నిబంధన మరియు 16(1) 20వ నిబంధనలు, 15(5) నిబంధన :**
అభ్యర్థులను యికపై తొలగించుటకు ముందుగా ఈ అభ్యర్థులకు వచ్చిన మిగుళ్లను పంపకము చేయవలసి యున్నది. 'ఎ' మరియు 'సి' లిరువురు చేరి 62 మిగులును కలిగి యున్నారు. కాని సి' కి 'ఎ' కన్న తొలి ఓటు హెచ్చుగా లభించినందున మొదట అతని మిగులు పంపకము చేయబడినది. 'సి'కు బదిలీ చేయబడిన ఆఖరి చిన్న కట్టలో 100 విలువ కలిగిన ఒక పత్రము కలదు. అది మిగులను మించుచున్నది. ఈ పత్రముపై తరువాతి ప్రిఫరెన్సు 'హెచ్'నకు నమోదు చేయబడినందున, మిగులంతయు అతనికే బదిలీ చేయబడినది. తరువాత 'ఎ' యొక్క మిగులు బదిలీ చేయబడవలసి యున్నది. పై పద్ధతి ప్రకారమే 'ఎ' మిగులంతయు 'ఎఫ్'నకు లభించును. తరువాత 'ఐ', మిగులు పంచబడను. అది 'కె' కు లభించును. ఎన్నిక ఫలితము నిర్ధారణ కాని మిగిలిన ముగ్గురు అభ్యర్థులలో 'కె' చివరి వాడు మరియు 19(2) నిబంధన యొక్క షరతులను నెరవేర్చనందునకు 'కె' తొలగింపబడెను.

**16(2) మరియు (3) నిబంధన :** 'హెచ్' యొక్క 366లో రెండు తొలి ఓట్లు 100 విలువకు బదిలీ చేయబడిన ఒక పత్రము 42 విలువకు బదిలీ చేయబడిన ఒక పత్రమ 42 విలువకు బదిలీ చేయబడిన పత్రమొకటి, మరియు 24 విలువ కలిగినది ఒక్కటి కలవు. రెండు తొలి ఓట్లు మొదట, అటు పిమ్మట, బదిలీ చేయబడిన ఓటు బదిలీచే యబడినవి, ఇది మొదటి బదిలీయైనందున, అవి 100 విలువకు బదిలీ చేయబడినవి. ఈ మూడు పత్రములలో 'హెచ్' తరువాతి ప్రిఫరెన్సుగా ఉండెను. అందుచే అతనికి 300 బదిలీ నీయబడినవి. ఆయన ఇప్పుడు కోటాను మించెను. ఎన్నిక పూర్తి చేయబడినది. కె ఓట్లు బదిలీని పూర్తి చేయవలసిన అవసరము యిక లేదు. పూర్తి వివరములు ఫలితముల పట్టికలో చూపబడినవి.

**ఫలితముల పట్టిక : ఓట్లు విలువ 5,400**

$$\text{కోటా} = \frac{5400}{8} + 1 = 676$$

| అభ్యర్థుల పేర్లు | మొదటి ఓట్లలోని ఓట్ల విలువ | ఇ మిగులు యొక్క పంపిణీ | ఫలితము | బి మిగులు యొక్క పంపిణీ | ఫలితము | జి మిగులు | ఫలితము |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| ఎ | 200 | ... | 200 | +200 | 320 | +18 | 338 |
| బి | 900 | ... | 900 | −224 | 676 | ... | 676 |
| సి | 300 | ... | 300 | + 96 | 396 | ... | 396 |
| డి | 100 | ... | 100 | ... | 100 | ... | 100 |
| ఇ | 1,100 | −424 | 676 | ... | 676 | ... | 676 |
| ఎఫ్ | 300 | ... | 300 | ... | 300 | ... | 300 |
| జి | 500 | + 210 | 710 | ... | 710 | −34 | 676 |
| హెచ్ | 200 | + 126 | 326 | ... | 326 | ... | 326 |
| ఐ | 400 | ... | 400 | ... | 400 | ... | 400 |
| జె | 300 | ... | 300 | ... | 300 | ... | 300 |
| కె | 200 | ... | 200 | ... | 200 | ... | 200 |
| ఎల్ | 200 | + 84 | 284 | ... | 284 | ... | 284 |
| ఎమ్ | 200 | ... | 200 | ... | 200 | ... | 200 |
| ఎన్ | 200 | ... | 200 | ... | 200 | ... | 200 |
| ఓ | 200 | ... | 200 | ... | 200 | +12 | 212 |
| పి | 100 | ... | 100 | ... | 100 | ... | 100 |
| భిన్నముల మూలమున నష్టము | | +4 | 4 | +8 | 12 | −+4 | 16 |
| మొత్తము | 5,400 | ... | 5,400 | ... | 5,400 | ... | 5,400 |

**ఫలితముల పట్టిక (కొనసాగింపబడినది)**

| అభ్యర్థుల పేర్లు | డి / పి ల ఓట్ల పంపిణీ | ఫలితము | ఎం/ ఎన్‌ల ఓట్ల పంపిణీ | ఫలితము | ఓ/ ఓట్ల పంపిణీ | ఫలితము | ఎల్ ఓట్ల పంపిణీ | ఫలితము |
|---|---|---|---|---|---|---|---|---|
| | (9) | (10) | (11) | (12) | (13) | (14) | (15) | (16) |
| ఎ | ... | 338 | +100 | 438 | +100 | 538 | +100 | 638 |
| బి | ... | 676 | ... | 676 | ... | 676 | ... | 676 |
| సి | ... | 396 | +100 | 496 | +100 | 596 | +42 | 638 |
| డి | −100 | ... | ... | ... | ... | ... | ... | ... |
| ఇ | ... | 676 | ... | 676 | ... | 676 | ... | 676 |
| ఎఫ్ | ... | 300 | +100 | 400 | ... | 400 | +100 | 500 |
| జి | ... | 676 | ... | 676 | ... | 676 | ... | 676 |
| హెచ్ | ... | 326 | ... | 326 | ... | 326 | ... | 326 |
| ఐ | +100 | 500 | +100 | 600 | ... | 600 | ... | 600 |
| జె | ... | 300 | ... | 300 | +12 | 312 | ... | 312 |
| కె | +100 | 300 | ... | 300 | ... | 300 | +42 | 342 |
| ఎల్ | ... | 284 | ... | 284 | ... | 284 | −284 | ... |
| ఎమ్ | ... | 200 | −200 | ... | ... | ... | ... | ... |
| ఎన్ | ... | 200 | −200 | ... | ... | ... | ... | ... |
| ఓ | ... | 212 | ... | 212 | −212 | ... | ... | ... |
| పి | −100 | ... | ... | ... | ... | ... | ... | ... |
| భిన్నముల మూలమున నష్టమైన విలువ | | 16 | ... | 16 | ... | 16 | ... | 16 |
| మొత్తము | | 5,400 | ... | 5,400 | ... | 5,400 | ... | 5,400 |

| అభ్యర్థుల పేర్లు | జె ఓట్ల పంపిణీ | ఫలితము మిగులు యొక్క పంపిణీ | ఎ / సి;ల మిగులు పంపిణీ | ఫలితము | కె ఓట్ల పంపిణీ | ఫలితము | ఎన్నిక ఫలితము |
|---|---|---|---|---|---|---|---|
| | (17) | (18) | (19) | (20) | (21) | (22) | (23) |
| ఎ | +100 | 738 | −62 | 676 | ... | 676 | ఎన్నికైన వారు |
| బి | ... | 676 | ... | 676 | ... | 676 | ఓటో ఎన్నిక |
| సి | +100 | 738 | −62 | 676 | ... | 676 | ఓటో |
| డి | ... | ... | ... | ... | ... | ... | ఎన్నిక కాలేదు |
| ఇ | ... | 676 | ... | 676 | ... | 676 | ఎన్నికైన వారు |
| ఎఫ్ | +12 | 512 | +62 | 574 | ... | 574 | ఎన్నిక కాలేదు |
| జి | ... | 676 | ... | 676 | ... | 676 | ఎన్నికైన వారు |
| హెచ్ | ... | 326 | +62 | 388 | +300 | 688 | ఓటో |
| ఐ | +100 | 700 | −24 | 676 | ... | 676 | ఓటో |
| జె | −312 | ... | ... | ... | ... | ... | ఎన్నిక కాలేదు |
| కె | ... | 342 | +24 | 366 | −300 | 66 | ఓటో |
| ఎల్ | ... | ... | ... | ... | ... | ... | ఓటో |
| ఎమ్ | ... | ... | ... | ... | ... | ... | ఓటో |
| ఎన్ | ... | ... | ... | ... | ... | ... | ఓటో |
| ఓ | ... | ... | ... | ... | ... | ... | ఎన్నిక కాలేదు |
| పి | ... | ... | ... | ... | ... | ... | ఓటో |
| భిన్నముల మూలమున నష్టమైన విలువ | | 16 | ... | 16 | ... | 16 | |
| మొత్తము | | 5,400 | ... | 5,400 | ... | 5,400 | |





20

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్య విధానం సంపుటి

# సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు ద్వారా కమిటీ సభ్యుల ఎన్నిక




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.